క్లుప్తంగా

వేగేశ్వరపురంలో బోరు ఏర్పాటు



వేగేశ్వరపురంలో బోర్ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న సర్పంచ్, అధికారులు

తాళ్లపూడి: వేగేశ్వరపురంలో తాగునీటి ఎద్దడి లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నట్టు సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు తెలిపారు. బుధవారం వేగేశ్వరపురంలో జల్ జీవన్ మిషన్‌లో భాగంగా రూ. 5లక్షల వ్యయంతో కొత్త బోరు పనులు ప్రారంభించారు. పనులు యద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించనున్నట్టు సర్పంచ్ పరశురామారావు తెలిపారు. గ్రామంలో వాటర్ ట్యాంకుల ద్వారా తాగు నీటిని సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూస్‌ఏఈ షేక్‌సూర్జాన్, పంచాతీ కార్యదర్శి నాగాంజనేయులు, సిబ్బంది ఉన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



తాడిపూడిలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్న సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు

తాళ్లపూడి: గ్రామంలోని గోదావరి స్నానానికి వెళ్లి నీటిలో మునిగి మృతి చెందిన గ్రామానికి చెందిన పడాల దుర్గా ప్రసాద్, పడాల దేవదత్త సాయి, అనిశెట్టి పవన్ గణేష్, గర్రే ఆకాష్, తిరుమలశెట్టి పవన్ కుమార్‌ల కుటుంబ సభ్యులకు బుధవారం ఆర్థిక సాయం అందించారు. సాయిస్ఫూర్తి హాస్పటల్ చైర్మన్, తాడిపూడి సర్పంచ్ నామా శ్రీనివాస్, డైరెక్టర్ లింగంపల్లి సుధీర్ ఆధ్వర్యంలో వారి చేతులు మీదుగా రూ.1.50 లక్షలను ఒక్కొకరికి రూ. 30 వేలు చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచారకమిటీ అధ్యక్షుడు తోట రామకృష్ణ, పార్టీ జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు గూడా విజయరాజు, మండల కాపు సంఘం అధ్యక్షుడు నామా ప్రకాషం, మండిగ గిరి, సుంకర సత్యనారాయణ, తిగిరిపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

పసుపు రైతుకు ప్రతికూలం

- పసుపు పంటకు మద్దతు దక్కేనా?
- దిగుబడి లేదు.. ధర లేదు..
- ముమ్మరంగా పసుపు తవ్వకాలు
- నియోజకవర్గంలో 1200 ఎకరాలలో సాగు



భూమిలో నుంచి పసుపును వేరు చేస్తున్న కూలీలు

నల్లజర్ల: రైతులకు సిరులు కురిపించే పంటలలో పసుపు ఒకటి. పంట ఏపుగా పెరిగి కళకళలాడుతున్నా రైతుకు సంతృప్తి నివ్వలేదు. దుంప చక్కగా ఊరిందన్న భరోసా లేదు. పంట దున్నే నాటికి ఆశించిన దిగుబడి రాదనే దిగులు రైతులలో నెలకొంది. కొన్ని చోట్ల బయటకు తీశారు. మరి కొన్ని చోట్ల తీస్తున్నారు. ఈ ఏడాది అధిక వర్షాలు, అల్ప పీడనాలు, ప్రతికూల వాతావరణంలో కొనసాగడంతో ఇబ్బంది ఏర్పడింది. పంట ఏపుగా ఉన్నా దిగుబడి మాత్రం తక్కువగా ఉంది. అంతేకాకుండా అక్కడక్కడ చీడపీడలు ఆశించాయి.

విస్తీర్ణం పెరిగినా..

2023లో పసుపు ధర పతనం కావడంతో రైతులంతా వెనక్కి తగ్గారు. 2024 సీజన్‌లో అనూహ్యంగా ధర పెరిగింది. ప్రారంభంలో క్వింటాలు రూ.5వేలు నుంచి పెరుగుతూ రూ.14,800 వరకు పలికింది. దీంతో 2024–25 సీజన్‌లో సాగు విస్తీర్ణం కొంత పెరిగింది. పంటకు విత్తనం కొనుగోలు నుంచి దుక్కులు, ఎరువులు, పురుగుమందులు, పెట్టుబడులు రెట్టింపయ్యాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మద్దతు ధర కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. పసుపు ఉత్పత్తి పెరగాలంటే గిట్టుబాటు ధర ఉండాలని పేర్కొంటున్నారు. క్వింటాలు పండిన పసుపు రూ.15వేలు పైన ఉంటే తప్ప పసుపు సాగు గిట్టుబాటు కాదని రైతులు చెబుతున్నారు.పసుపు పంట సాగుకు ఎకరాకు రూ.లక్షకు పైగా ఖర్చవుతుంది. అదే కౌలు రైతుకు మరో రూ.30వేలు అదనమవుతుంది.



గునపాలతో తవ్వి పసుపు తీస్తున్న కూలీలు

ఖర్చు ఎక్కువే..

గోపాలపురం నియోజకవర్గంలో దాదాపు 1200 ఎకరాలలో పసుపు సాగవుతున్నట్టు ఉద్యానశాఖాధికారి ఎం.బబిత తెలిపారు. పసుపు సాగుకు 9నెలల కాలపరిమితి పడుతుంది. పుట్టు విత్తనం ఖరీదు రూ.7వేలు. ఎకరానికి 6 పుట్లు రూ.42వేలు అవుతుంది. పసుపు సాగు చేయాలంటే అధికంగా ఖర్చు చేయాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు. పసుపు పంట సాగు ఒక ఎత్తయితే భూమి నుంచి మగ కూలీలు గెడ్డపలుగులతో పోడుస్తుంటే ఆడ కూలీలు వాటిని వేరు చేస్తారు. తర్వాత ఉడికించి దాదాపు 40రోజుల పాటు ఆరబెట్టాలి. దీనంతటికి కూలీల ఖర్చు ఎక్కువగా అవుతున్నాయని రైతులు చెబుతున్నారు. పంట సాగు చేసే సమయంలో ఉన్న ధర విక్రయించే సమయానికి ఉండడం లేదంటున్నారు. పసుపు పంటకు సహజంగా తెగుళ్ల బెడద ఎక్కువ ఉంటుంది. ఈ ఏడాది అధిక వర్షాల కారణంగా దుంప పెరగలేదని, ప్రస్తుతం పసుపు కొమ్ములు ధర మార్కెట్‌లో క్వింటాలు రూ.15,000 ఉంది. ఎకరానికి 30 క్వింటాళ్ల రావాల్సిన దిగుబడులు 20 నుంచి 22 క్వింటాళ్లు వస్తున్నాయని రైతులు వివరించారు.



పసుపును ఉడికిస్తున్న కూలీలు

రాయితీ అందిస్తే కాస్త ఊరట



ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా విత్తనం, ఎరువులు, పురుగుమందులు రాయితీపై అందించాలి. తద్వారా సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు రైతులకు కొంత ఊరట లభిస్తుంది. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

– చోడసాని రాంబాబు, రైతు, తూర్పుచోడవరం

'ఉపాధి'కి అనుసంధానం చేయాలి



పసుపు సాగు పండించడం ఒక ఎత్తయితే దానిని భూమి నుంచి తవ్వి తీయడం ఇబ్బందిగా ఉంది. కూలీలు దొరకడం లేదు. ప్రభుత్వ సాయం అందించాలంటే ఉపాధి కూలీలను పసుపు సాగుకు అనుసంధానం చేయాలి.

– ఉప్పు నరేష్, రైతు, తూర్పుచోడవరం

ఒలింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ



బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు

నల్లజర్ల: జాతీయ స్థాయిలో జరిగిన ఒలింపియాడ్ పోటీలలో నల్లజర్ల ఏకేఆర్జీ పాఠశాల విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. ఈ విషయాన్ని ఆ స్కూల్ ప్రిన్సిపాల్ కేఎల్ఎస్ మల్లికార్జునరావు బుధవారం విలేకరులకు తెలిపారు. గతేడాది డిసెంబర్ 3 నుంచి 12 వరకూ సైన్స్, గణితం పోటీలు జరిగాయన్నారు. వాటి ఫలితాలను ఇప్పుడు ప్రకటించారన్నారు. వాటిలో 4 నుంచి 9 తరగతి చదువుతున్న తమ 15 మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించారని తెలిపారు. కాగా.. ఆ విద్యార్థులకు స్కూలు చైర్మన్ చావా గోకుల్, కరస్పాండెంట్ వడ్లమూడి రామారావు అభినందించారు.

మహిళా కౌన్సిలర్లకు సత్కారం



మహిళా కౌన్సిలర్లను సత్కరిస్తున్న సభ్యులు

నిడదవోలు: స్థానిక మదనగోపాలస్వామి ఆలయంలో బుధవారం ఆర్యవైశ్య మహిళా సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపల్ వైస్ చైర్మన్ గంగుల వెంకటలక్ష్మి, కౌన్సిలర్లు చిలకల శారదదేవి, ఆలమూరి భారతిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మమిళా సంఘ అధ్యక్షురాలు జల్లూరు నాగపుష్పావతి, కార్యదర్శి కందగడ్ల భాగ్యలక్ష్మి, కోశాధికారి బోనగిరి పద్మజ, ప్రగళ్లపాటి పద్మశ్రీ, కొలపర్తి వనిత కౌర్లేపర వరలక్ష్మి, అనంతం శిరీష తదితరులు పాల్గొన్నారు.

శ్రమకాల ధ్యాన కూడికలు ప్రారంభం

- క్రైస్తవ మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు
- 40 రోజుల పాటు ఉపవాసం
- ఈస్టర్ పండుగతో ముగింపు



కృపాధార లూథరన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవ విశ్వాసులు

నిడదవోలు: క్రైస్తవుల ఆధ్యాత్మిక జీవితంలో ప్రాముఖ్యంగా భావించే శ్రమకాల ధ్యాన కూడికలు(లెంటు డేస్) బుధవారం ప్రారంభమయ్యాయి. నియోజకవర్గంలోని ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 40 రోజులు పాటు చేసే ఉపవాస ప్రార్థనలు ప్రతి రోజు సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహిస్తారు. క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాసంతో ప్రభువును ఆరాధించారు. శ్రమకాలాలు మండల కాలాలుగా 40 రోజులు ఉపవాస దీక్షలు చేపడతారు. క్రైస్తవులు తమ ఆధ్యాత్మిక జీవితంలో అత్యంత ప్రాముఖ్యంగా భావించే శ్రమకాలాలను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. బుధవారంతో ప్రారంభమైన శ్రమ కాలాలు ఈస్టర్ (పునర్థానపండుగ)తో ముగిస్తాయి. పట్టణంలో రాయిపేటలో ఉన్న మెంటే సుందరరావు మెమోరియల్ లూథరన్‌చర్చి, చర్చిపేటలో ఉన్న కృపాధార లూథరన్ చర్చి, ఆర్‌సీఎం, బైబిల్ మిషన్ సంఘాలతో పాటు పలు ప్రార్థన మందిరాల్లో దైవ జనులు ప్రత్యేక ఆరాధనలు, కీర్తనలు, బైబిల్ పఠనం, వాక్యోపదేశాలను అందజేశారు.

పవిత్రంగా ఆచరించాలి



క్రైస్తవులు 40 రోజుల మండల కాలాన్ని ఎంతో పవిత్రంగా, పరిశుద్ధంగా ఆచరించాలి. క్రమశిక్షణమైన జీవన విధానాన్ని అవలంబిస్తూ ఆధ్యాత్మికంగా బలపడాలి. అనాథులకు ఆశ్రయం కల్పించడం, ఆనార్తులకు ఆకలి తీర్చడం వంటి పుణ్యకార్యాలు చేయాలి.

– పాస్టర్ రెవరెండ్ కొరుమిల్లి కమలాకర్, మెంటే సుందరరావు మెమోరియల్ సెయింట్ జాన్స్ టౌన్ లూథరన్ చర్చి, నిడదవోలు

ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో



కొవ్వూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో రాణీసుస్మిత

కొవ్వూరు: పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఇంటర్మీడియెట్ పరీక్ష కేంద్రాన్ని ఆర్డీవో రాణీసుస్మిత బుధవారం తనిఖీ చేశారు. కళాశాలలో ఇంగ్లీష్ పరీక్షకు 248 మంది హాజరు కావాల్సి ఉండగా ఏడుగురు గైర్హజరైనట్టు సిబ్బంది తెలిపారు. అన్నీ రూములు తిరిగి పరీక్ష నిర్వహిస్తున్న తీరుని ఆర్డీవో పరిశీలించారు. ఏవిధమైన మాస్ కాపింగ్‌కి ఆస్కారం లేకుండా సక్రమంగా నిర్వహించాలని సూచించారు.అనంతరం హైస్కూలు ప్రాంగణంలో ఉన్న మధ్యాహ్న భోజన పథకంలో భాగం వండిన ఆహార పదార్థాలను ఆర్డీవో పరిశీలించారు. అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు.

గుబ్బాలమ్మ హుండీ ఆదాయం రూ.2,26,356



హుండీ ఆదాయం లెక్కిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

నిడదవోలు రూరల్: గోపవరం గ్రామంలో ఉన్న గుబ్బాలమ్మ అమ్మవారి ఆలయ హుండీని బుధవారం లెక్కించినట్టు ఆలయ మేనేజర్ నామా సూర్యప్రకాష్ తెలిపారు. దేవాదాయశాఖ తాడేపల్లిగూడెం ఇన్‌స్పెక్టర్ ఎ.సుజన్‌కుమార్ పర్యవేక్షణలో గుబ్బాలమ్మ ఆలయ హుండీని లెక్కించగా 98 రోజులకు రూ.2,26,356 ఆదాయం వచ్చినట్టు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంచదార దుర్గాప్రసాద్, నాయకులు ఆరేపల్లి చిన నంగాలు, నీలం శ్రీనివాస్, అడ్డగర్ల కృష్ణ, వి.సూర్య చంద్రరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మోసగించిన వ్యక్తిపై కేసు

కొవ్వూరు: ఇళ్లు కొనిస్తానని నమ్మించి కొవ్వూరు పట్టణానికి చెందిన మద్దూకూరి ఆనంద్ కిషోర్ అనే వ్యక్తి తన వద్ద రూ.28లక్షలు సొమ్ము తీసుకొని మోసగించినట్టు మద్దూరులంక గ్రామానికి చెందిన వడ్డి జార్జ్‌పాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై కె.శ్రీహరిరావు తెలిపారు. తనకు ఉన్న సొంతింటిని రూ.28లక్షలకు అమ్ముకున్నానన్నారు. తన పరిచయమైన ఆనంద్‌కిషోర్ రెండు పోర్షన్ ఇంటిని కొనిస్తానని నమ్మించి తన వద్ద ఉన్న రూ.28 లక్షలు తీసుకుని ఇళ్లు ఇవ్వకుండా మోసగించినట్లు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు నిందుతుడిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నేత్రదానం

తాళ్లపూడి: మలకపల్లి గ్రామానికి చెందిన గద్దె సూర్యకాంతం(88) బుధవారం మృతి చెందారు. ఆమె కుటుంబ సభ్యులు సూర్యకాంతం నేత్రాలను దానం చేశారు. కుమారులు జయరామకృష్ణ, నాగేశ్వరరావు, కుమార్తె వెంకట లక్ష్మిల ప్రోత్సాహంతో నిడదవోలు రాజరాజేశ్వరీ లయన్స్ నేత్ర వైద్యశాల వైద్యులు ఆమె కార్నియాలను సేకరించారు. హైదరాబాద్‌లోని ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌కు వాటిని తరలించినట్టు తెలిపారు. గ్రామానికి చెందిన మద్దుకూరి శ్రీనివాసరావు నేత్రదానం చేసేలా ప్రోహించారు.

ముగిసిన శివరాత్రి ఉత్సవాలు

చాగల్లు: చంద్రవరం శివాలయంలో శివరాత్రి ఉత్సవాలు ముగింపులో భాగంగా హనుమాన్‌ఛాలీసా పారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజ కార్యక్రమాలు, భజన కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు. అలాగే ఆలయ ప్రాంగణంలో అన్నసమారాదన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ఏర్పాట్లను పర్యవేక్షించింది.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

LAND FOR SALE

■ 3 Cents E/F Land for Sale in Housing Board Colony, Amalapuram. Contact : 7993833919 [HA-09393]

PLOT FOR SALE

■ కేవలం 7.5లక్షలకే 25 సెంట్లు భూమి 100 ఎర్రచందనం మొక్కలతో కలిపి స్పాట్ రిజిస్ట్రేషన్ మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు ఎర్రచందనం సాగు ఒక్కటే మార్గం. ✆ 98668 68887 [B-1266847]

■ రాజమండ్రి రూరల్ కడియపుసావరం గ్రామ ఇళ్ళ మధ్య ఈస్ట్ ఫేసింగ్ 154 చ॥గ॥ & జగ్గంపేట మండలం కాత్రేవులపల్లిలో 200 గ॥ స్థలం అమ్మబడును.✆ : 89851 27289 [SCA-25001953]

Services

GOLD FINANCE

■ బంగారం కొనబడును. బ్యాంకులో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకి తీసుకుంటాం. ✆ 88024 89999 [B-2604]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 [B-2606]

Wanted

■ రాజమండ్రి, వర్జీపట్నం, తునిలో ప్రా॥ కం॥ ప్రాజెక్ట్స్, షోరూమ్స్ నందు సెక్యూరిటీ గార్డ్స్, సె॥ సూపర్‌వైజర్స్ కావలెను. జీ॥ 12 to 15 వేలు. రూం+భో. రాజ్ సెక్యూరిటీ దివిజెక్, రాజమండ్రి - ✆ : 93922 69369 [R-35]

■ మెకానిక్ హెల్పర్లు కావలెను. జీతము 15000/- నుండి 18,000/- వరకు, శ్రీదేవి హోండా ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద మెయిన్ రోడ్, కాకినాడ ✆ : 94909 98888 [R-131]

■ సెలబ్రిటీస్ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15 వేలు - 40వేలు,ఫ్రీ రూం+భోజనం. HYD. 9347197693 [HA-99983]

■ త్రినేత్ర హోంకేర్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీ :18K. , Ph : 8520980099, 8520874499 [HA-1902]

■ షిరిడీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్ లో లేడీ సూపర్‌వైజర్స్, నర్సులు, కాంపౌండర్స్, ఆయాలు, భార్యాభర్తలు వార్డ్ బాయ్స్ కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-15160]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
సాక్షి క్లాసిఫైడ్స్
నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra
సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం.
ఫోన్స్: 0883-2483010

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నేడు గీత కార్మికుల మద్యం దుకాణాలకు డ్రా

కొవ్వూరు: జిల్లాలో గీత కార్మికులకు కేటాయించిన 13 మద్యం దుకాణాలకు గురువారం ఉదయం 10 గంటలకు రాజమహేంద్రవరంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ పి.ప్రశాంతి చేతుల మీదుగా డ్రా తీయనున్నట్టు పొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ కె.సత్య నారాయణ తెలిపారు. వీటిలో కొవ్వూరు సర్కిల్ పరిధిలో తాళ్లపూడి, చాగల్లు మండలాలకు ఒక్కొక్కటి చొప్పున దుకాణం కేటాయించారన్నారు. దరఖాస్తుదారులు గోదావరి రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న సబ్ కలెక్టర్ కార్యాలయానికి రావాలని ఆయన కోరారు.

గీత కార్మికుల మద్యం షాపులకు నేడు లాటరీ

దేవరపల్లి: గోపాలపురం నియోజకవర్గంలో గీత కార్మికులకు కేటాయించిన రెండు మద్యం దుకాణాలకు గురువారం ఉదయం 10 గంటలకు రాజమహేంద్రవరంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద లాటరీ నిర్వహిస్తున్నట్టు దేవరపల్లి ఎక్సైజ్ సీఐ బి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. రెండు మద్యం దుకాణాలకు దేవరపల్లి మండలంలో 39, గోపాలపురం మండలంలో 43 దరఖాస్తులు వచ్చినట్టు చెప్పారు. దరఖాస్తులను లాటరీ తీసి, దుకాణాలను కేటాయిస్తారన్నారు. దరఖాస్తుదారులు ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయానికి రావాలని తెలిపారు.

నేడు మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియ

నిడదవోలు : గీత కార్మికులకు కేటాయించిన మద్యం దుకాణాలకు సంబంధించి లాటరీ ప్రక్రియను రాజమహేంద్రవరంలో సబ్‌కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్టు నిడదవోలు ఎక్సైజ్ సీఐ ఆర్‌జే సతీష్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిడదవోలు మండలంలో గౌడ కులస్తుల నుంచి 48 దరఖాస్తులు వచ్చాయన్నారు. అదే విధంగా పెరవలి మండలంలో శెట్టిబలిజ కులానికి సంబంధించి 39 దరఖాస్తులు వచ్చాయన్నారు.

పశ్చిమ డెల్టాకు 4,800 క్యూసెక్కులు



నిడదవోలు వద్ద పశ్చిమ డెల్టా ప్రధాన కాలువ

నిడదవోలు : విజ్జేశ్వరం హెడ్ స్లూయిజ్ నుంచి పశ్చిమ డెల్టా ప్రధాన కాలువకు బుధవారం సాగునీటి విడుదల చేశారు. గోదావరి పశ్చిమడెల్టా పరిధిలో రైతుల సాగునీటి అవసరాల మేరకు జలవరనుల శాఖ ధవళేశ్వరం హెడ్‌వర్క్స్ అధికారులు నీటి విడుదలను ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరిస్తున్నారు. దీనిలో భాగంగా గత వారం రోజులుగా పశ్చిమ డెల్టాకు 4,600 క్యూసెక్కులు వదులుతున్నారు. దీనిని 4,800 క్యూసెక్కులకు పెంచారు. అదే విధంగా తూర్పు డెల్టాకు 2850 క్యూసెక్కులు, సెంట్రల్ డెల్టాకు 1800 క్యూసెక్కులు వదులుతున్నారు. పశ్చిమడెల్టా పరిధిలో నరసాపురం కాలువకు అత్యధికంగా 1669 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఏలూరు కాలువలకు 872 క్యూసెక్కులు, తణుకు కాలువకు 592 క్యూసెక్కులు, అత్తిలి కాలువలకు 433 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నారు.

నేటి నుంచి ఆలయ పునఃప్రతిష్ఠ మహోత్సవాలు



దుద్దుకూరులో పునర్నిర్మాణం చేసిన సీతారామస్వామి వారి దేవాలయం

దేవరపల్లి: మండలంలో దుద్దుకూరులో దాతలు, గ్రామస్తుల సహకారంతో పునర్నిర్మించిన సీతారామస్వామి ఆలయ ప్రతిష్ఠాపన, మహాకుంభాభిషేక మహోత్సవాలు గురువారం నుంచి ఈ నెల 9వ తేదీ వరకూ అత్యంత వైభవంగా జరుగనున్నాయి. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. దాదాపు 130 సంవత్సరాల క్రితం గ్రామంలో సీతారామస్వామి వారి ఆలయం నిర్మించారు. ఆ ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆలయ పునర్నిర్మాణం చేపట్టారు. సుమారు రూ. 2 కోట్ల అంచనా వ్యయంతో ఆలయ నిర్మాణం చేశారు. గత నెల 10వ తేదీన ఆలయం వద్ద నూతన ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన అత్యంత వైభవంగా నిర్వహించారు. కాగా ఆలయంలో సీతారాములు, లక్ష్మణుడు, ఆంజనేయస్వామి, ద్వారపాలకుల విగ్రహాలను ప్రతిష్ఠంచనున్నారు.

లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం

- జిల్లా తొమ్మిదో అదనపు జడ్జి అనురాధ



కొవ్వూరు సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా తొమ్మిదో అదనపు జడ్జి ఎం.అనురాధ

కొవ్వూరు: ఈనెల 8వ తేదీన కొవ్వూరులో నిర్వహించే జాతీయ మెగాలోక్ అదాలత్ ద్వారా కేసులు సత్వరం పరిష్కారించుకునే అవకాశం లభిస్తుందని జిల్లా తొమ్మిదో అదనపు జడ్జి ఎం.అనురాధ సూచించారు. కోర్టు హాలు బుధవారం మహిళా న్యాయవాదులతో నిర్వహి ంచిన సమావేశంలో ఆమె మాట్లాడారు. లోక్ అదాలత్‌లో కేసులు రాజీ చేసుకోవడం ద్వారా సమయం, సొమ్ము ఆదా అవుతాయన్నారు. పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం–2013 ప్రవేశ పెట్టారు. ఉద్యోగం చేసే ప్రతీ మహిళ ఈ చట్టం గురించి తెలుసుకోవాలని సూచించారు. మహిళలకు సంబంధించిన ఎక్కువ కేసులు పరిష్కరించేలా న్యాయవాదులు సహకరించాలని కోరారు. సీనియ ర్ సివిల్ జడ్జి జీవీఎల్ సరస్వతి,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.సాయికృష్ణ, మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

విచక్షణారహితంగా పురుగు మందులు వాడొద్దు

గోపాలపురం: రైతులు విచక్షణారహితంగా పురుగు మందులు వినియోగించవద్దని కలవచర్ల కృషివిజ్ఞాన కేంద్రం కీటక విభాగ శాస్త్రవేత్త కె.విజయప్రసాద్ సూచించారు. మండలంలోని కొవ్వూరుపాడు, కరగపాడు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రవేత్త విజయప్రసాద్ మాట్లాడుతూ పంటల సాగులో సమగ్ర సస్యరక్షణ ఎంతో ముఖ్యమన్నారు. రైతులు మిత్ర పురుగులను సంరక్షించుకుంటూ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు పాటిస్తూ వ్యవసాయం చేయాలన్నారు. మండల వ్యవశాయశాఖ అధికారి బి.రాజా రావు మాట్లాడుతూ విశిష్ట గుర్తింపు సంఖ్యను ప్రతి రైతు పొందాలని సూచించారు. తుంపర్ల సేద్యం, కూరగాయలు సేద్యంపై రైతులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. సర్పంచ్‌లు చిలకా లక్ష్మణస్వామి, బొమ్మిన నాగమణి, వ్యవశాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సంపద తయారీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



వేలివెన్నులో మాట్లాడుతున్న డివిజనల్ పంచాయతీ అధికారి అమ్మాజీ

ఉండ్రాజవరం: చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు గ్రామ పంచాయతీలల్లో పారిశుధ్యన్ని మెరుగపరచాలని కొవ్వూరు డివిజనల్ పంచాయతీ అధికారి వై.అమ్మాజీ అన్నారు. మండలంలో వేలివెన్నులో గ్రామ పంచాయతీల్లో ఘన వ్యర్థాల నిర్వహణపై బుధవారం నియోజకవర్గ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తడిచెత్త, పొడిచెత్త వేరు చేసే ప్రక్రియపై గ్రామ ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. తద్వారా చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రంలో పని సులభతరం అవుతుందన్నారు. ఈవోపీఆర్డీ అంజనేయ శర్మ, డీపీఆర్‌సీ రిసోర్స్‌పర్సన్ మొహిద్దీన్‌లు చెత్త నుండి సంపద సృష్టించు విధానంపై శిక్షణ ఇచ్చారు. చెత్త సేకరణ సమయంలో ప్రోససింగ్, వర్మీ తయారీ గురించి వివరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ అత్తిలి సత్యనారాయణ, కార్యదర్శులు పాల్గొన్నారు.

తాడిపూడి మృతులకు నష్ట పరిహారం

కొవ్వూరు: ఫిబ్రవరి 26వ తేదీన మహాశివరాత్రి సందర్భంగా తాడిపూడి గ్రామానికి చెందిన ఐదుగురు యువకులు గోదావరి నదిలో మునిగి మృతి చెందిన ఘటన అందరికీ విదితమే. ఆ ఐదుగురు యువకుల కుటుంబాలకు రూ.5లక్షలు చొప్పున నష్ట పరిహారం అందించను న్నట్టు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రకటించారు. పరిహారం చెక్కులను మృతుల కుటుంబాలకు అందజేయనున్నట్టు ఎమ్మెల్యే ప్రకటించారు. బుధవారం ఆయన సచివాలయం నుంచి ఒక వీడియో, ప్రకటన విడుదల చేశారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
దేవరపల్లి బ్రాంచ్ (02707)
మెయిన్ రోడ్డు, దేవరపల్లి, తూర్పుగోదావరి జిల్లా, ఎ.పి - 534313.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

[illegible] ... నాటికి రూ.8,12,088.00/- ... హోమ్ లోన్ అకౌంట్ నెం. 37078641850) + తేది 05.12.2024 ... తేది.04.12.2024 న ... తేది 28.02.2025న ... [illegible]

స్థిరాస్తి వివరములు:

[illegible] ... డోర్ నెం.1-144, ... 242 చ॥గ॥ ... నెం. 2002/2007, తేది: 25.09.2007 ... [illegible]

తేది: 28.02.2025
ప్రదేశం: దేవరపల్లి

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా